# DISTRICT COMMON EXAMINATION BOARD, GUNTUR
# SLIP TEST - (2018 - 2019)

**Class** : X | **Medium** : TM / EM
**Subject** : TELUGU | **Lesson** : 8
**Month** : OCTOBER | **Max. Marks : 10 M.**

## SLIP TEST - A
### పాఠము : సముద్ర లంఘనం

**I. అవగాహన - ప్రతిస్పందన : (3 మార్కులు)**

**ఈ క్రింది పద్యమునకు ప్రతిపదార్థం రాయండి.** **2**

1. తన చూ పంబుధిమీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ
క నభోవీథికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టూది గ్ర
క్కున నక్కొండ యడంగఁద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

2) **ఈ క్రింది పద్యానికి భావం రాయండి.** **1**

గిరి గ్రుంగఁద్రొక్కి చెంగున
హరి నింగికి దాఁటుగొనిన హరిహరి యపుడా
హరి యెగసినట్లు దోఁచక
గిరి యెగసినయట్లు తోఁచెఁ గెళవుల కెల్లన్

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : ($4\frac{1}{2}$ మార్కులు)**

అ) **ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **2 x 1 = 2**

1. ప్రబంధం అంటే ఏమిటి ?
2. మహావేగంతో వెళుతున్న హనుమంతుని చూసి దేవతలు ఏమనుకున్నారు ?

ఆ) **ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి.** **$2\frac{1}{2}$**

1. హనుమంతుని బలం ఎంతటిదో ఊహించి రాయండి ?

**(లేదా)**

ఆంజనేయుడు సముద్రలంఘనానికి ముందు చేసిన చేష్టల ఆంతర్యం ఏమై ఉంటుంది ?

**III. భాషాంశాలు : ($2\frac{1}{2}$ మార్కులు)**

**అడిగిన విధంగా జవాబులు గుర్తించండి.** **$5 \times \frac{1}{2} = 2\frac{1}{2}$**

1. అసురులు - అంటే అర్థం గుర్తించండి. [ ]
ఎ) దేవతలు బి) మానవుడు సి) రాక్షసులు డి) గంధర్వులు
2. 'సముద్రలంఘనం' పాఠం దేని నుండి గ్రహింపబడినది ? [ ]
ఎ) మను చరిత్ర బి) ఆముక్తమాల్యద సి) వసు చరిత్ర డి) రామాభ్యుదయం
3. 'గిరి' ఈ పదమునకు పర్యాయపదం గుర్తించండి. [ ]
ఎ) సముద్రము బి) పర్వతము సి) వృక్షము డి) ఆకాశము
4. తన 'చూపు' - ఇది ఏ సమాసమో గుర్తించండి. [ ]
ఎ) బహువ్రీహి బి) షష్ఠీ తత్పురుష సి) నైతత్పురుష డి) విశేషణ పూర్వపదం
5. 'కూటాగ్రం' - ఏ సంది ? గుర్తించండి. [ ]
ఎ) గుణ సంధి బి), సవర్ణదీర్ఘ సంధి సి) వృద్ధి సంధి డి) యణాదేశ సంధి

# DISTRICT COMMON EXAMINATION BOARD, GUNTUR
## SLIP TEST - (2018 - 2019)

| | | | |
|---|---|---|---|
| Class | : X | Medium | : TM / EM |
| Subject | : TELUGU | Lesson | : 8 |
| Month | : OCTOBER | Max. Marks : 10 M. | |

## SLIP TEST - B

**పాఠము : "ధన్యుడు"**

**I. అవగాహన - ప్రతిస్పందన : (3 మార్కులు)**

ఈ క్రింది పద్యమునకు 'భావము' మాత్రమే రాయండి.

1. గిరికార్ముక నిర్గతమై **2**
   హరిశర మపు డసురవరపురాభిముఖంబై
   సురగరుడదురవలోక
   త్వరతోఁ జనె నొకమహారవం బుదయింపన్

2. ఈ క్రింది కంఠస్థ పద్యం రాయండి.
   తన చూ పంబుధిమీఁదఁ .................. గుప్పించి లంఘించుచోన్. **1**

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : ($4\frac{1}{2}$ మార్కులు)**

అ) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **2 x 1 = 2**

1. 'సముద్ర లంఘనం' పాఠం నేపథ్యం రాయండి.
2. హనుమంతునికి లంక ఎలా కన్పించింది ?

ఆ) ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానం రాయండి. **$2\frac{1}{2}$**

1. హనుమంతుని సముద్ర లంఘనాన్ని కవి ఎలా వర్ణించాడు ?

(లేదా)

ఆంజనేయుని 'బలం' గురించి మీకున్న అభిప్రాయం రాయండి.

**III. భాషాంశాలు : ($2\frac{1}{2}$ మార్కులు)**

అడిగిన విధంగా జవాబులు గుర్తించండి. **$5 \times \frac{1}{2} = 2\frac{1}{2}$**

1. అపారమైన తీరం గలది. ఇది ఏ పదానికి వ్యుత్పత్త్యర్థమో గుర్తించండి. [ ]
   ఎ) ఆదివారం   బి) పారావారం   సి) వారంవారం   డి) తీరాపారం
2. మత్తేభ పద్య గణములు గుర్తించండి. [ ]
   ఎ) భరనభభరవ   బి) మసజసతతగ   సి) నజభజజజర   డి) సభరనమయవ
3. 'గుణము' - దీనికి వికృతి గుర్తించండి. [ ]
   ఎ) గానము   బి) గొనము   సి) గోణము   డి) గణము
4. 'అంబుధి' ఈ పదమునకు అర్థము గుర్తించండి. [ ]
   ఎ) అగ్ని   బి) భూమి   సి) ఆకాశం   డి) సముద్రము
5. "అయ్యలరాజు రామభద్రు"ని కాలం గుర్తించండి. [ ]
   ఎ) 14వ శతాబ్దం   బి) 15వ శతాబ్దం   సి) 16వ శతాబ్దం   డి) 20వ శతాబ్దం